www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 సోమవారం

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి। 11, మార్చి 2024

సంపుటి: 5 సంచిక: 291, పేజీలు: 12, వెల: రూ.5/-

బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు
కావలెను

తెలంగాణ రాష్ట్రంలో వెలుతురు తెలుగు దిన పత్రిక, యందు పని చేయుటకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

86398 40328

రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్, హైదరాబాద్, నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, జిల్లా కేంద్రాల్లో ఉండి పనిచేసేవారికి ప్రాధాన్యత



## సంఘాలతో చర్చించకుండా
# నిర్ణయాలు తీసుకోం...

- రోజుకు 18 గంటలు పని చేస్తూ పాలనను గాడిలో పెడుతున్నాం
- కోదండరాం సార్ ఎమ్మెల్సీగా ఉంటే శాసన మండలికి గౌరవం
- 1100 మంది రిటైర్డ్ ఉద్యోగుల కొనసాగింపుపై త్వరలో నిర్ణయం
- మేం అల్లాటప్పాగా అధికారంలోకి రాలేదు
- ఇన్నాళ్లు సంఘాలకు గౌరవ అధ్యక్షులుగా ఉన్నది కేసీఆర్ కుటుంబమే
- ఎంసీహెచ్ఆర్డీలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలతో సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్ (వెలుతురు): పదేళ్లుగా మీ సమస్యలు చెప్పుకోవడానికి అవకాశం రాలేదు. ఆవేదన వినేవారు లేక ఇబ్బందులు పడ్డారు. మీ సమస్యలు పరిష్కరించే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో పొందుపరిచింది. వాటిని పరిష్కరించే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుంది. ఇన్నాళ్లు సంఘాలకు గౌరవ అధ్యక్షులుగా ఉన్నది, అధి కారంలో ఉన్నది కేసీఆర్ కుటుంబమే. నిర్బంధాలతో పాలన సాగిస్తామనుకోవడం వారి భ్రమ. సమస్యలకు పరిష్కారం నిర్బంధాలు కాదు.. చర్చలే. మీకు విశ్వాసం కల్పించడానికే మీతో చర్చలు జరిపాం. ఇప్పటికే మీ సమస్యల పరిష్కారానికి మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించాం. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు ఉచితంగా విద్యుత్ ఇచ్చే బాధ్యత మా ప్రభుత్వానిది. దీనిపై కేబినెట్ లో నిర్ణయం తీసుకుంటాం. ప్రభుత్వ పాఠశాలల్లో కిందిస్థాయి సిబ్బందిని నియమిస్తాం. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఉద్యోగుల తరపున ప్రాతినిధ్యం ఉండాలి. తెలంగాణ రాష్ట్రాన్ని ఏ ఒక్క రాజకీయ పార్టీ తామే సాధించామని చెప్పుకున్నా అది అసంబద్ధం. విద్యార్థి, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల పోరాటంతో తెలంగాణ రాష్ట్రం సిద్దించింది. రక్తం చిందించకుండా తెలంగాణ సాధించామని కేసీఆర్ పచ్చి అబద్దాలు మాట్లాడుతారు. కేసీఆర్ కుటుంబంలో ఎవరి రక్తం చిందలేదేమో కానీ, తెలంగాణ కోసం కానిస్టేబుల్ కిష్టయ్య లాంటి వారు రక్తాన్ని చిందించారు. శ్రీకాంతాచారి లాంటి వారు మాంసపు ముద్దలయ్యారు. తెలంగాణ బాపు అని తనకు తానే చెప్పుకుంటుండు. అలా చెప్పుకోవడానికి కనీస పోలిక ఉండాలి.

తెలంగాణ బాపు సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్. తెలంగాణ ఆత్మను గౌరవించకపోతే సమాజం మనల్ని క్షమించదు. తెలంగాణలో ఆదాయం పడిపోయింది..ఆదాయం కోసం కేవలం లిక్కర్ పైనే ఆధారపడేలా కేసీఆర్ పాలన సాగింది. మొదటి తారీఖు ఉద్యోగులకు జీతాలు వేసినా మేం ప్రచారం కల్పించుకోలేదు.

మూడు నెలల్లో 30వేల ఉద్యోగాలు భర్తీ చేసాం. ఒక్కో చిక్కుముడిని విప్పుతూ ఉద్యోగాల భర్తీని ముందుకు తీసుకెళ్లాం. 11వేల పైచిలుకు ఉద్యోగాలతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసాం. రోజుకు 18 గంటలు పని చేస్తూ పాలనను గాడిలో పెడుతున్నాం. మూడు నెలలు ఉంటది.. ఆరు నెలలు ఉంటదని కొందరు మాట్లాడుతున్నారు. తమాషా అనుకుంటున్నారా? మేం అల్లాటప్పాగా అధికారంలోకి రాలేదు. ఇది ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం.

పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉండటం ఖాయం. ప్రతిపక్ష నాయకుడికి నేను విజ్ఞప్తి చేస్తున్నా. ప్రజాస్వామ్యంపై గౌరవం, విశ్వాసం ఉండాలి. 95 శాతం మంది ఉద్యోగులు నిజాయితీగా పనిచేస్తున్నారు. సంఘాలపై కక్షగట్టి వాటిని రద్దు చేస్తే, ప్రజలు కేసీఆర్ ప్రభుత్వాన్ని రద్దు చేశారు. శాఖలవారీగా సంఘాలు ఉండాల్సిందే. మంత్రివర్గ ఉపసంఘం శాఖలవారీగా సమావేశం నిర్వహించి నిర్ణయాలు తీసుకుంటుంది.

సంఘాలతో చర్చించకుండా నిర్ణయాలు తీసుకోం. వివిధ శాఖల్లో ఉన్న 1100 మంది రిటైర్డ్ ఉద్యోగుల కొనసాగింపుపై త్వరలో నిర్ణయం తీసుకుంటాం. గవర్నర్ తో మాట్లాడి కోదండరాం సార్ ను శాసన మండలికి పంపుతాం. ఆయన ఎమ్మెల్సీగా ఉంటే శాసన మండలికి గౌరవం. ఉద్యోగుల డీఏతో పాటు ఇతర అంశాలపై మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం...



## సమాజంలో స్త్రీ పాత్ర
# మహోన్నతమైనది..

### చీఫ్ జడ్జి శ్రీమతి నిర్మలా గీతాంబ

హైదరాబాద్ వెలుతురు మార్చి 10: సిటీ స్మాల్ కాజెస్ కోర్ట్ హైదరాబాద్ తెలంగాణ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించబడిన మహిళా దినోత్సవ వేడుకలు అత్యంత వైభవోపేతంగా నిర్వహింప బడ్డాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథి అయిన సిటీ స్మాల్ కాజెస్ కోర్ట్ చీఫ్ జడ్జ్ శ్రీమతి నిర్మల గీతాంబ గారు మాట్లాడుతూ నేటి సమాజం లో స్త్రీ పాత్ర అత్యంత మహోన్నత మైనదని మహోజ్వల లమైనదనిపేర్కొన్నారు మరియు వారు మాట్లాడుతూ స్త్రీ మూర్తి సమాజం లో నేడు ఒక తల్లిగా ఒక తోబుట్టువుగా ఒక సతిగా ఒక స్పూర్తిదాతగా సమాజం లో ఒక మూర్తి గా ఒక కీర్తివంతురాలుగ ఒక శక్తి గా ఒక దీప్తి గా,ఒక సృష్టికర్తగా ,ఒక సమ దృష్టిగా ఒక పాల వెల్లిగా ఒక గుణశీలిగా ఒక తోడుగా ఒకనీడగా తాను నిర్వహించు పాత్ర అది అనిర్వచనీయ మైనదని అద్వితీయమైనదని అనుపమానమైనదని నిరూపమానమైనదనని కొనియాడారు మరియు ఈ సంబరాలలో పాల్గొని ఈ. ఉత్స వాలను ఇంత ఘన విజయం గావించిన అందరికి అభినందనలను తెలియజేశారు. మనకున్న చట్టాలు, చట్టపరమైన అంశాలను దృష్టిలో పెట్టుకొని సమాజం లో ప్రతి ఒక్క స్త్రీ బాధ్యతగ వ్యవహరించి యువతరానికి స్పూర్తిదాతగా ఉండాలి. మరియు ఈ వేడుకలలో మరో విశిష్ట అతిథిగా పాల్గొన్న ప్రిన్సిపల్ రెంట్ కంట్రోలర్ సికింద్రాబాద్ మేడం మిస్ ఎన్ శాశ్వత గారు మరియు చీఫ్ జడ్జి నిర్మల గీతాంబ చేతుల మీదుగా వివిధ రకాల ఆటల పోటిలలొ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతుల ప్రధాన ఉత్సవం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సిటీ స్మాల్ కాజెస్ సీఈవో శ్రీ శ్రీనివాస్ మరియు ఈ కార్యక్రమన్ని ముందుండి నడిపించిన శ్రీమతి అంజనీ కుమారి మరియు సెంట్రల్ నాజర్ నాగేందర్ రాజు మరియు అకౌంటెంట్ శ్రీనివాస్ మరియు అబ్దుల్ హై వివిధ భాగాల్లో పనిచేస్తున్న కోర్ట్ సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాలను దిగ్విజయముగ జయప్రదంగా చేయడం జరిగింది.

## ప్రతి ఒక్క స్త్రీ
# యువతరానికి స్ఫూర్తిగా ఉండాలి

### అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి హాజరైన రంగారెడ్డి జిల్లా బీసీ కుల సంఘం అధ్యక్షులు అంజయ్య గౌడ్

హైదరాబాద్ వెలుతురు మార్చి 10: ఆదివారం రోజున బిసి కుల సంఘ ఐక్యవేదిక మరియు భారతి శ్రీకృష్ణ యాదవ్ సేవ సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పాటు చేయడం జరిగింది మరియు సావిత్రిబాయి వర్ధంతి



కార్యక్రమం ఖైరతాబాద్ జైన్ మందిరంలో జరపడం జరిగింది.

ఈ కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షులు కె. నరసింహ యాదవ్ మరియు శ్రీకృష్ణ యాదవ సేవ సంఘం అధ్యక్షులు రాజేష్ యాదవ్ ముఖ్య అతిథులు ఏ సుజాత మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రొటెక్షన్ ఆఫీసర్ మేడ్చల్.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆంజనేయులు గౌడ్ ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వడ్డగోని అంజయ్య గౌడ్, సిహెచ్ వేణుమాధవ్ రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ వర్కాల బాలరాజు గౌడ్ , రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ బాలరాజు గౌడ్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు మునగపాటి పరమేష్ నేత, విశ్వనాథ్ ముదిరాజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ చారి గారు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదినారాయణ యాదవ్, సోషల్ మీడియా కన్వీనర్, శ్రీదేవి, సునీత యాదవ్ ,కవిత రాజు, మహేష్ గౌడ్, శెట్టి ప్రదీప్ యాదవ్, ప్రకాష్ సింగ్ ,మధు గౌడ్, మల్లేష్ యాదవ్ ,శ్రీనివాస్ శ్రీనివాస చారి, కుబేరుడు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# పారిస్ ఒలింపిక్ క్రీడలకు సన్నాహాలు ముమ్మరం

### కేంద్ర యువజన వ్యవహారాలు-క్రీడల శాఖ మంత్రితో ముఖాముఖి

హైదరాబాద్ వెలుతురు మార్చి 10:

ఈ ఏడాది (2024) ఆగస్టులో పారిస్ ఒలింపిక్స్ ప్రారంభం కానున్న ఈ నేపథ్యంలో భారత జట్టు సన్నాహాలు.. ఈసారి సాధించగల పతకాల సంఖ్యపై మీ ఆలోచనలేమిటి?

పారిస్-2024 ఒలింపిక్ క్రీడలకు మన క్రీడాకారులు అర్హత సాధించడంతోపాటు సర్వసన్నద్ధులు కావడంలో మేము సంపూర్ణంగా మద్దతిచ్చాం. నిర్దిష్ట సంఖ్యలో పతకాల గురించి కాకుండా భారత క్రీడాకారుల బృందం అత్యుత్తమ ప్రతిభా ప్రదర్శనతో స్వదేశానికి వస్తుందన్నది నేను విశ్వసిస్తున్నాను. మన క్రీడాకారులు దేనికీ వెరచేవారు కారు... ప్రపంచంలోని అత్యుత్తమ ఆటగాళ్లతో దీటుగా పోటీపడగల సమర్థులు. ఈ నేపథ్యంలో భారత క్రీడాకారులు అధిక సంఖ్యలో అర్హత సాధించి, సర్వ సన్నద్ధం కావడానికిగల ఏ చిన్న అవకాశాన్నీ మేం జారవిడుచుకోలేదు. ఈ ఒలింపిక్ సన్నాహకాలకు సంబంధించి ఎంపిక చేసిన ఒలింపిక్ క్రీడా విభాగాల్లో శిక్షణ, పోటీల్లో మనవాళ్లు పాల్గొనేలా 350కిపైగా విదేశీ క్రీడా పోటీలకు వెళ్లడం కోసం అనుమతి ఇవ్వబడింది. తద్వారా క్రీడాకారులు అంచనాల ఒత్తిడిని అధిగమించి అత్యుత్తమ ప్రతిభా ప్రదర్శనకు సిద్ధమయ్యేలా ప్రోత్సహించాం.

అర్హత సాధనకు సంబంధించి ప్రస్తుత పరిస్థితి ఏమిటి?

మన క్రీడాకారులలో ఇప్పటిదాకా 58 మంది పారిస్-2024 ఒలింపిక్ క్రీడలకు అర్హత సాధించారు. అలాగే మన పురుషుల/మహిళల టేబుల్ టెన్నిస్ జట్లు రెండూ తొలిసారి ఒలింపిక్ గేమ్స్ డ్రాలో స్థానం సంపాదించాయి. అంతేకా



కుండా మహిళల స్కీట్ షూటింగ్, ఈక్వెస్ట్రియన్ (డ్రెస్సేజ్) విభాగాల్లోనూ భారత్ తొలిసారిగా ఒక్కొక్కటి వంతున కోటాను సాధించింది.

క్రీడాభివృద్ధికి ప్రభుత్వం కొన్నేళ్లుగా అనుసరిస్తున్న విధానాల్లో వచ్చిన మార్పులేమిటి?

మన క్రీడాకారులు ఎలాంటి జంకుగొంకూ లేకుండా పోటీపడేలా ప్రధాని నరేంద్ర మోదీ సదా ప్రోత్సహిస్తున్నారు. ఈ మేరకు అనేక రంగాల్లో ప్రపంచ అగ్రగామిగా వెలుగొందుతున్న సాహస నవ భారతానికి అనుగుణంగా వారిని తీర్చిదిద్దడానికి చర్యలు చేపట్టారు. రియో ఒలింపిక్స్ నుంచి మార్పు చోటుచేసుకున్న కీలకాంశాల్లో క్రీడాకారులకు క్రీడా సౌలభ్యం కల్పన ఒకటి. తదనుగుణంగా శిక్షణ, పోటీలకు వెళ్లడంపై వారి అభ్యర్థనలకు మునుపటికన్నా వేగంగా... కొన్నిసందర్భాల్లో కేవలం గంటల్లోనే అన్నిరకాల అనుమతులూ మంజూరు చేయబడ్డాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే సాధించిన అంతర్జాతీయ ఫలితాలకన్నా మరింత మెరుగైన ఫలితాలు సాధించగల, పతక సాధనలో భారత్ సామర్థ్యాన్ని ఇనుమడింపజేసే క్రీడలు, విభాగాలను గుర్తించే ప్రక్రియను మా మంత్రిత్వశాఖ, జాతీయ క్రీడా సమాఖ్యలు ఎప్పుడో ప్రారంభించాయి. ఇందులో భాగంగా వీలైనన్ని ఎక్కువ పతకాల సాధనతోపాటు మొత్తం పతకాల సంఖ్యను పెంచగల అవకాశమున్న సైక్లింగ్, స్విమ్మింగ్ వంటి క్రీడలను మేము మరింతగా ప్రోత్సహిస్తున్నాం.

మరి నిధుల మాటేమిటి... క్రీడాభివృద్ధికి ప్రభుత్వం ఏ మేరకు నిధులు వెచ్చిస్తోంది?

క్రీడాభివృద్ధికి నిధుల విషయంలో... 2013-14లో రూ.1,093 కోట్ల స్థాయి నుంచి 2023-24నాటికి కేటాయింపులు రూ.3397.32 కోట్లకు పెరిగాయి. అంటే- గత దశాబ్ద కాలంలో మా మంత్రిత్వశాఖ బడ్జెట్ పరిమాణం మూడు రెట్లకుపైగా పెరిగింది. క్రీడాకారులకు సరైన సమయంలో... సరైన మద్దతు లభిస్తున్నదని చెప్పడానికి ఇదే నిదర్శనం.





## లోకసభ ఎన్నికల లోపు
# వంతెన నిర్మాణం చేపట్టండి...

### గతంలో మైలారం నుండి కరీంనగర్ వరకు బ్రిడ్జి నిరీస్తామన్నా బండి సంజయ్.
### హామీ నెరవేర్చాలని మానేరు శివారు లో ఉన్న మైసమ్మ గుట్ట వరకు పాదయాత్ర
### బండి ఇచ్చిన హామీ వీడియో ను మైలారం మైసమ్మ గుట్టపై ప్రదర్శించి వినూత్న నిరసన.
### లోక్ సభ ఎన్నికల వరకు శంకుస్థాపన చేయాలి
### బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ డిమాండ్

గన్నేరువరం, వెలుతురు, మార్చి 10: గతంలో మైలారం నుండి కరీంనగర్ వరకు బ్రిడ్జి నిరీస్తామన్నా బండి సంజయ్ హామీ నెరవేర్చాలని మానేరు శివారు లో ఉన్న మైసమ్మ గుట్ట వరకు పాదయాత్ర చేస్తూ, బండి ఇచ్చిన హామీ వీడియో ను మైలారం మైసమ్మ గుట్ట వద్ద ప్రదర్శించి ఆదివారం వినూత్న నిరసన తెలుపుతూ లోక్ సభ ఎన్నికల వరకు శంకుస్థాపన చేయాలని బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం మైలారం గ్రామ శివారులోని మైసమ్మ గుట్ట వద్ద నుండి కరీంనగర్ వరకు మానేరు రిజర్వాయర్ పై వంతెన నిర్మించాలని ఇక్కడి ప్రాంత ప్రజలు ఎన్నో ఏళ్లుగా పోరాడుతూనే ఉన్నామని, ప్రజాప్రతినిధులు హామీలు ఇస్తూనే ఉన్నారు కానీ అది అమలుకు నోచుకోలేదని. మానేరు రిజర్వాయర్ నిర్మాణం చేపట్టక ముందు ఉమ్మడి బెజ్జంకి, ఇల్లంతకుంట, తిమ్మాపూర్, మండలాల ప్రజలు ఎద్దుల బండ్లు, సైకిళ్ల పై, ఇప్పటి గన్నేరువరం మండలం మైలారం గ్రామం మీదుగా కరీంనగర్ వరకు వెళ్ళేవారని, భౌగోళికంగా గన్నేరువరం మండల కేంద్రం నుండి కరీంనగర్ వరకు 8 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. కాని డ్యామ్ నిర్మాణం వలన చుట్టూ తిరిగి వెలితే 42 కిలోమీటర్లు రావడంతో ప్రయాణం దూరాబారం అయిందని. ఆసుపత్రి కి వెళ్లే రోగులకు, పై చదువులకు కళాశాలకు వెళ్లే విద్యార్థులకు, నిత్యం జిల్లా కేంద్రానికి వెళ్లే చిరు వ్యాపారులకు, కూలీలకు, రైతులకు, ప్రయాణం పెనుబారం అయిందని, వర్షాకాలం కురిసే వర్షాలకు మండలం మొత్తం అష్ట దిగ్బంధం లో ఉంటుందని, అంబులెన్సు లు రాకుండా మధ్యలోనే తిరిగి వెళ్తున్నాయని దీంతో ఎంతో మంది ప్రాణాలు వదిలేసారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. లోకసభ ఎన్నికల వరకు వంతెన పనులు ప్రారంభించక పోతే వచ్చే ఎన్నికల్లో మూడు మండలాల నుండి పెద్ద ఎత్తున నామినేషన్ లు వేస్తామని హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పుల్లెల జగన్, ప్రధాన కార్యదర్శి పుల్లెల రాములు, సంపతి మహేందర్, లక్ష్మణ్, వరాల మల్లేశం, జక్కనపెల్లి హరీష్ జక్కనపెల్లి రాజకుమార్, లక్ష్మి రాజం, శంకరయ్య, రమేష్, దుడ్డు రాములు, గువ్వ పర్శరాములు, జక్కనపెల్లి లక్ష్మణ్ వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో భువనగిరి ఎంపీ సీటు గెలవాలి

### బిజెపి ఎల్ఇడి ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించిన బీజేపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్
### భువనగిరి పార్లమెంట్ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న బిజెపి సీనీయర్ నాయకులు

భువనగిరి వెలుతురు మార్చి 10:

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశనికి ముఖ్యఅతిథిగా బీజేపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్ గారు, విశిష్ఠా అతిథిగా డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గారు, రాష్ట్ర ఉపాధ్యక్షులు %చీయూ% ప్రభాకర్, గంగిడి మనోహర్ రెడ్డి, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కాసం వెంకటేశ్వర్లు యాదవ్, భువనగిరి పార్లమెంట్ ప్రభారి పానుగంటి పాపారావు, బండారపు లింగుస్వామి, జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, నాగం వర్షిత్ రెడ్డి, బొక్క నరసింహా రెడ్డి ఈ సమావేశానికి హాజరై బిజెపి ఎల్ఇడి ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం “సత్యకుమార్ గారు” ప్రసంగిస్తూ.. నరేంద్ర మోడీ గారూ చేస్తున్నా సంక్షేమ పథకాలు మరియు అయోధ్య భవ్య రామ మందిరం నిర్మాణము, ఆర్టికల్ 370 రద్దు , త్రిపుల్ తలక్ రద్దు, ఇలా చెప్పుకుంటే పోతే చాలా పెద్దా లిస్ట్ ఉంది, ప్రపంచ దేశాలు భారతదేశం వైపూ చూస్తున్నాయి కాబట్టి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపి ఎన్ డి ఏ కి 400 సీట్లు వస్తాయి కాబట్టి అందులో మన భువనగిరి ఎంపీ సీటు ఉండాలి తెలియజేశారు..

భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ (మాజీ ఎంపీ )గారు ప్రసంగిస్తూ.... ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన దేశాల సరసన భరతదేశాన్ని ప్రపంచ ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దిన యోధుడు భారతదేశాన్ని



విశ్వగురు చేయడానికి కంకణం కట్టుకున్న నరేంద్ర మోడీ గారికి మనం భువనగిరి సీటును గెలిచి కానుకగా అందించాలని మరియు ప్రపంచ అత్యంత ఆదరణీయన పొందిన దార్శాణికుడు నరేంద్ర మోడీ గారు మరొకమారు నరేంద్ర మోడీ గారు ప్రధాని అయితే భారతదేశాన్ని ప్రపంచ అగ్ర దేశంగా తీర్చిదిద్దుతాడని అన్ని సర్వేలు మరొకమరు నరేంద్ర మోడీ ఏ ప్రధాని అని చెపుతున్నాయి.

“ఫిర్ ఏక్ బార్ చార్సో 400 ఫార్” అని చెపుతూ ఈ విస్తృత స్థాయి సమావేశానికి వచ్చిన నాయకులకు కార్యకర్తలకు మార్గనిర్దేశం చేస్తూ మండల కమిటీలు బూత్ కమిటీలు శక్తి కేంద్రాలు ఇంఛార్జిలకు ప్రచార విధివిధానాలు ఏ విధంగా ముందుకు వెళ్లాలని సూచనలు సలహాలు ఇచ్చినారు.

ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది అన్ని బూర నర్సయ్య గౌడ్ అన్నారు.

## శంకర్‌పల్లి నూతన సిఐను సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు శివ యాదవ్



**శంకర్‌పల్లి: మార్చ్ 10: (వెలుతురు):** శంకర్‌పల్లి నూతన సీఐ మహమ్మద్ హబీబుల్లా ఖాన్‌ను ఆదివారం పోలీస్ స్టేషన్‌లో మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు శివ యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు సిఐను ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శంకర్‌పల్లి సర్కిల్ పరిధిలో ఏదైనా సమస్య ఉంటే నేరుగా తమ వద్దకు వచ్చి కలవాలని సూచించారు. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీస్ వారికి అందరూ సహకరించాలని కోరారు.

## మహిళలకు బహుమతులను అందజేసిన బిఆర్ఎస్ నాయకలు కరేడ్ల లక్ష్మారెడ్డి

- సహకరించిన దాతలు కరెడ్ల లక్ష్మారెడ్డి రాగుల మల్లేష్ కుర్మ

**నంగునూర్ మండలం, వెలుతురు మార్చ్10:** మహిళ దినోత్సవ సందర్భంగా నంగునూర్ మండలం ఘనపూర్ గ్రామంలో మహిళ సమైక్య ఆద్వర్యయంలో మహిళలకు ఆటల పోటీలు



నిర్వహించుకున్నారు ఈ సందర్బంగా ఆటల పోటీలలో గెలుపోయిందిన వారికి బహుమతులు అందిస్తున్న BRS పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కరెడ్ల లక్ష్మారెడ్డి సాయిలు.. ఈ కార్యక్రమంలో విఓ లీడర్లు మహిళలు బిఆర్ఎస్ యువజన నాయకులు మన్నె బాబు అనిల్ రెడ్డి పాల్గొన్నారు.

## భారతీయ జనతాపార్టీ ఓబీసీ మోర్చా నంగునూర్ మండల అధ్యక్షులుగా గట్టు రవిందర్ ముదిరాజు



**నంగునూర్ మండలం, వెలుతురు మార్చ్10:** భారతీయ జనతాపార్టీ ఓబీసీ మోర్చా నంగునూర్ మండల అధ్యక్షులుగా అప్పలాయచెరువు గ్రామానికి చెందిన గట్టు రవీందర్ ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికోవడం జరిగింది రవిందర్ మాట్లాడుతూ బిజెపి గ్రామ గ్రామాన బలోపేతం దిశగా నియామకాలను చేపడు తున్నామన్నారు. ఇందులో భాగంగానే బీజేపీని గడప గడపకు చేర్చేలా కృషిచేస్తానని తెలిపారు. నంగునూర్ మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా నాకు అవకాశం ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు కి జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డికి మాజీ జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్ రెడ్డి కి మండల అధ్యక్షుడు వెంకటరమణ రెడ్డి గారికి కృతజ్ఞతలు పార్టీ ని ముందుకు తీసుకెళ్లే విధంగా అహర్నిశలు కృషి చేస్తానని నాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పార్టీ గెలుపుకు కష్ట పడ్తానని తెలియజేసారు.

## జనాభా దమాషా ప్రకారం ఎస్ సి రిజర్వేషన్ కల్పించాలి

మాజీ ఎస్ సి కార్పొరేషన్ చైర్మన్

మాదిగ జేఏసీ వ్యవస్థపాక అధ్యక్షులు డాక్టర్ పిడమర్తి రవి

**జహీరాబాద్, 10 మార్చి, వెలుతురు :**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పార్లమెంటరీ మాదిగల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఆదివారం




నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎస్ సి కార్పొరేషన్ చైర్మన్ మాదిగ జేఏసీ వ్యవస్థపాక అధ్యక్షులు డాక్టర్ పిడమర్తి రవి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములో మాదిగల జనాభా నిష్పాతి ప్రకారం 12% శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రతి పార్టీ మాదిగలకు 2 ఎంపీ స్థానాలు కేటాయించాలని మాదిగలందరు మాదిగ జాతికి అనుకూలంగా పని చేయాలనీ పదవుల కోసం కులాన్ని తాకట్టు పెట్టె వ్యక్తిత్వం పిడమర్తి రవిది కాదని చివరి శ్వాస వరకు జాతి కోసం పోరాడుతానని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డ యాదయ్య నర్సింగ్ రావు జిల్లా అధ్యక్షులు జె రవికిరణ్, బండి మోహన్, డేవిడ్, రమేష్, శివప్ప, దయ రాజు, మొగులయ్య, అశోక్, సురేష్, రవి వివిధ మాదిగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



కరీంనగర్ జిల్లా వెలుతురు మార్చి 10: రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గారిని సన్మానిస్తున్న తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుగ్గిళ్ల శ్రీనివాస్ మరియు గౌడ సంఘం నాయకులు

# మహిళాలోకానికి స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి పూలే

- జిల్లా లీగలైజ్ డిఫెన్స్ కౌన్సిల్ వసంత సత్యనారాయణ పిళ్లే


టీయూటీఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కస్తూరి కిషన్ ప్రసాద్



**సూర్యాపేట, వెలుతురు మార్చి 10:** యావత్ భారత దేశ మహిళలోకానికి మహాత్మ సావిత్రిబాయి పూలే స్ఫూర్తిదాయకమని జిల్లా లిగలైజ్ డిఫెన్స్ కౌన్సిల్ వసంత సత్యనారాయణ పిళ్లే అన్నారు. సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అదివారం స్థానిక మహాత్మ జ్యోతి రావు పూలే విగ్రహం వద్ద సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహిళల చదువు కోసం వారి సంక్షేమం కోసం నిరంతరం కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అన్నారు. ఆమె ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. ఆమె జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లతో పాటు బీసీ మహిళలకు సగభాగం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. టీయూటీఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కస్తూరి కిషన్ ప్రసాద్ మాట్లాడుతూ ఆధునిక భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయిని, మహిళల కోసం మొట్టమొదటి పాఠశాలను స్థాపించిన సామాజిక సంఘసంస్కర్త నిమ్నవర్గాల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేస్తూ మహిళా విద్యాభివృద్ధికి ఎనలేని కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని అన్నారు. సావిత్రిబాయి పూలే గారి ఆశయాల సాధద కోసం అందరూ కృషి చేయాలని అన్నారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మట్టిపల్లి మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి కంచుకొమ్ముల వెంకట్, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు, న్యాయవాది తల మళ్ళ హస్సేన్, తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సూర్యా పేట జిల్లా అధ్యక్షులు కస్తూరి కిషన్ ప్రసాద్ మరియు నాయకులు బయ్య మల్లికార్జున్, కొమ్ము వెంకన్న,కోడి లింగయ్య, సారగండ్ల వెంకటమ్మ, నామ వేణు, గైగుళ్ళ మహేష్, బండారి హరి,పాల నవీన్, భూతరాజు వెంకన్న, కొండ ఉపేందర్, కాసా అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య బి.పి. రావు సేవలు చిరస్మరణీయం

నేడు ఆచార్య వంగవల్లి విశ్వనాథమ్‌చే ఆచార్య బిపిరావు స్మారక ఉపన్యాసం




**హైదరాబాద్ వెలుతురు మార్చి 10:** ఆచార్య వంగవల్లి విశ్వనాథమ్ గారిచే ఆచార్య బి.పి. రావు గారి స్మారక ఉపన్యాసం 11 మార్చి సోమవారం 2024 నిస్సహాయులు మాతాపితరుల ప్రేమకు పోషణకు దూరమైన బాల బాలికలను అక్కున చేర్చుకొని గత 74 సంవత్సరాలుగా ఎన్నో సేవలు అందిస్తున్న సంస్థ హైదరాబాద్ చిల్డ్రన్స్ ఎయిడ్ సొసైటీ ఈ సంస్థకు వ్యవస్థాపకులు అయినటువంటి పూజ్యులు వి.కే ధగే మరియు పూజ్యనీయురాలు తెహిమినిబాయ్ గార్ల ఆశయాలకు ఆదర్శాలకు అనుగుణంగా అకుంఠిత దీక్షతో ధర్మబద్ధంగా బాలబాలికల ఎదుగుదలకు వారిని విద్యాధికులుగా తీర్చిదిద్దటానికి కృషి జరుగుతూ వున్నది. ఆచార్య బి.పి. రావు గారు సేవలు చిరస్మరణీయం. సంస్థ వజ్రోత్సవాలు జరుపుకుంటున్న తరుణం. ఆచార్య రావు గారు సంస్థకు అంకితమైన వారు నిస్వార్థ సేవలు అందించినవారు వారి గౌరవార్థం సంస్థ ప్రాంగణంలోనే 11 మార్చి సోమవారం 2024 సాయంత్రం 5:30 గంటలకు స్మారక ఉపన్యాసం ఏర్పాటు చేశాము. ఆచార్య వంగవల్లి విశ్వనాథం గారు ఆచార్య రావుగారి పూర్వ విద్యార్థి ప్రముఖ వక్త సామాజిక చైతన్యానికి కృషికి తోడ్పడుతున్నవారు ఈ స్వారక ఉపన్యాసాన్ని యివ్వటానికి అంగీకరించారు ఆచార్య రావు గారి పూర్వ విద్యార్థులు అభిమానులు కళాశాలల అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మా చిరు ప్రయత్నానికి అండగా వుండాలని కోరుతున్నాము.



## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కలిసిన లక్ష్మాపురం యాదవ పెద్దలు

**వెలుతురు న్యూస్, యాదాద్రి జిల్లా:** రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామంలో యాదవ సంఘ భవన నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని కోరుతూ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం గారికి యశోద కృష్ణ గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నీల నరసింహ,నీల ఐలయ్య,గొర్ల నరసింహ,నీల నరసింహ,మండే కృష్ణ,నీల యాదయ్య, గొర్ల నరేష్,మెండే కొండలు,దాసరి మల్లేశం,నీల మధు,మండే శివ,చిల్లర సాయి,నీల శ్రీకాంత్ తదితర యాదవ సభ్యులు పాల్గొనడం జరిగింది.



## వివిధ గ్రామాలల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వీరేశం

గ్రామాలను సస్యశ్యామలం చేయడమే తన లక్ష్యం

**వెడుతురు న్యూస్: యాదాద్రి జిల్లా:** రామన్నపేట మండలం పరిధిలోని వివిధ గ్రామాలల్లో నకిరేకల్ గౌరవ ఎమ్మెల్యే వేముల వీరేశం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

మునిపంపుల గ్రామంలో MGNREGS నిధుల నుండి రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు..

దుబ్బాక గ్రామంలో MGNREGS నిధుల నుండి రూ 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు..

నీర్నెముల గ్రామంలో MGNREGS నిధుల నుండి రూ. 05 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు..

ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిదులు, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## జ్యోతి నగర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

ముఖ్యఅతిథిగా హాజరైన సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్

**రామచంద్రాపురం వెలుతురు మార్చి 10:**

రామచంద్రాపురం 112 డివిజన్ పరిధిలోని జ్యోతి నగర్ కమ్యూనిటీ హాల్ లో జ్యోతి నగర్ డ్వాక్రా గ్రూప్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన






అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్టింగ్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపి, అక్కడ నిర్వహించిన పలు పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసిన సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్



## 12వ తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్ని మంజూరు చేసి కొత్త పిఆర్‌సి ప్రకటన చేయాలి

తపస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దత్తాత్రి

**జహీరాబాద్ వెలుతురు మార్చి 10:**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జహీరాబాద్ డివిజన్ సమావేశం స్థానిక సరస్వతి శిశు మందిర్ లో డివిజన్ అధ్యక్షులు తుక్కప్ప అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నిరంతరం కృషి చేస్తుందని ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు దత్తాత్రి అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయ ఉద్యోగుల యొక్క బిల్స్ అన్నీ కూడా పెండింగ్ లో ఉన్న కారణంగా ఉపాధ్యాయ ఉద్యోగులు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారు నూతన ప్రభుత్వం వచ్చి మూడు నెలలైనా పెండింగ్లో ఉన్న బిల్లు ఒకటి కూడా క్లియర్ చేయకపోవడం శోచనీయమన్నారు. అలాగే ప్రభుత్వం చొరవ తీసుకొని ఉపాధ్యాయ పదోన్నతులు బదిలీల ప్రక్రియను ఈ వేసవి సెలవుల్లోనే పూర్తిచేసే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈనెల 12వ తేది జరిగే మంత్రివర్గ సమావేశంలో పెండింగ్ లో ఉన్న బిల్లులన్నీ కూడా క్లియర్ చేసి కొత్త పిఆర్సీ ప్రకటన చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరసింహారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు దశరథ్ డివిజన్ అధ్యక్షులు తుక్కప్ప వివిధ మండలాల




అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీపాల్ విజయ్, కృష్ణ, చంద్రశేఖర్ నరేందర్, శేఖర్,జయప్రకాష్ మొగులయ్య, బాలకృష్ణ కృష్ణ, యాదయ్య,ఈశ్వర్ శివరాజ్,విఠల్, శ్రీనివాస్ మల్లేశం,అశోక్ హనుమంతు, దయాకర్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.



**హైదరాబాద్ వెలుతురు మార్చి 10:**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం మరియు ఉమెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ బిజెపి ఉపఅధ్యక్షురాలు డీకే అరుణ, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ ఏం శిల్ప రెడ్డి, సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మాధురి, మహిళా నాయకులు బండారి మీనాక్షి గౌడ్, మేఘనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ శ్రీ ఫౌండేషన్‌లోని చిన్నారులకు అల్పాహారం, బియ్యం పంపిణీ : ఏకాంత్ గౌడ్



శేర్లింగంపల్లి వెలుతురు: మానవత్వం చాటుకొని నలుగురికి సహాయం చేయాలనే ఆలోచనతో వివేకానంద నగర్ డివిజన్ ఆల్విన్ కాలనీ లోని న్యాయ శ్రీ ఫౌండేషన్ (అనాధ(శ్రమం)లోని చిన్నారులకు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఏకాంత్ గౌడ్,ఆదివారం అల్పాహారం తోపాటు, 25 కేజీల బియ్యం, కంది పప్పు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకురాలు విద్య కల్పన, తిరుపతి రెడ్డి, భాను యాదవ్, పల్నాటి అశోక్, జీతేందర్, గణేష్ గౌడ్, దయాకర్ రెడ్డి, మర్ల శ్రీను, వినోద్, నాగరాజు, షాలిని, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలను సత్కరించిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు..

కూకట్ పల్లి వెలుతురు: కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ ప్రభాకర్ రెడ్డి నగర్ వాసులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావుని బుధవారం వివేకానందనగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీ ఆంజనేయస్వామి ఆలయాన్ని పునఃనిర్మాణం చేపడుతున్న నేపథ్యంలో ఆలయ నిర్మాణ నమూనాను పరిశీలించారు.



అనంతరం ఆలయ నిర్మాణ శైలి తదితర అంశాలపై చర్చించారు. ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయం అందించడానికి ముందుకు వచ్చిన కపిల్ గుప్తా దంపతులను రాజేశ్వరరావు శాలువాతో సత్కరించారు. ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ బాకీ, దత్తు, సాగర్, రాంరెడ్డి, విష్ణు, శ్రీనివాస్, రాంచందర్, లింగం, గోపాలకృష్ణ, శివ, శేషగిరి చారి, శ్రీనివాస్, రాజు చారి, విజయ భవాని, శిల్పి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మా కూకట్‌పల్లి మండల నూతన కార్యవర్గం ఎన్నిక

కూకట్‌పల్లి, వెలుతురు: ట్రస్మా కూకట్ పల్లి మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు సూచించిన ఎన్నికల నియమావళిని పాటిస్తూ సుమారు 60 మంది సభ్యుల



సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుని ప్రకటించారు. ట్రస్మా కూకట్ పల్లి మండల చైర్మన్ గా సురభి రవీందర్ రావు, సలహాదారు గుండడి అశోక్, అధ్యక్షుడు డొల్ల మల్లేష్, ప్రధాన కార్యదర్శి యద నరేందర్, కోశాధికారి చింతలగారి వెంకట్ స్వామి నియమితులయ్యారు. ట్రస్మా ను మరింత బలోపేతం చేస్తామని నూతన కార్యవర్గం ఈ సందర్భంగా పేర్కొన్నారు. తమను ఎన్నుకున్న సబ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున సభ్యులు పాల్గొన్నారు.

## ఆత్మను పోషించడానికి మనం ఆనందాన్ని పంచుకోవాలి...

### దయతో ఉండాలనేదే బ్రహ్మ కుమారీస్ వారి సంకల్పం..

### శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్..

శేర్లింగంపల్లి వెలుతురు: వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర కాలనీలో సుఖ్ శాంతి భవన్, రాజయోగా మెడిటేషన్ సెంటర్ నందు రాజయోగా ఓం శాంతి సంస్థ 88వ వార్షికోత్సవ కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, నాయకులు



గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, జోన్ ఇంచార్జ్ సరోజిని దిది, సెంటర్ ఇంచార్జ్ జ్యోతి దీదీ తో కలిసి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఓం శాంతి పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజయోగా మెడిటేషన్ ద్వారా సమాజ శ్రేయస్సు కోసం ఈ సంస్థ ప్రతి అడుగు ముందుకు వేస్తుందన్నారు. 2009వ సం.లో కార్పొరేటర్ గా గెలిచిన తర్వాత తిరుపతికి పాదయాత్రగా వెళ్లిన సమయంలో కర్నూల్ రాజయోగా కేంద్రంలో ఓం శాంతి సంస్థ వాళ్ళు ఇచ్చిన అథిద్యాన్ని, గత 15సంవత్సరలుగా ఓం శాంతి కేంద్రంతో వారితో ఉన్నా అనుబంధాన్ని జగదీశ్వర్ గౌడ్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బాష్పక యాదగిరి, కల్పన ఏకాంత్ గౌడ్, ముకన్న, వెంకన్న, కాలనీ జనరల్ సెక్రటరీ సూర్య రావు, వెంకటస్వామి సాగర్, దుర్గా, కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

# రంగారెడ్డి జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక

శంకర్‌పల్లి మార్చి 10 (వెలుతురు): శంకర్పల్లి మండల కేంద్రంలో జిల్లా మహాసభలను ఏర్పాటు చేయడం జరిగింది. తదనంతరం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టియూటిఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డి మల్లారెడ్డి అదేవిధంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి రఘునందన్ రెడ్డి హాజరు కాగా ఎన్నికల అధికారిగా రాష్ట్ర కార్యదర్శి గోపాల్ నాయక్ అదే విధంగా ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పి మొగులయ్య సమక్షంలో రంగారెడ్డి జిల్లా నూతన కార్యవర్గ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

అధ్యక్షులుగా జి డేవిడ్, ప్రధాన కార్యదర్శిగా ఎండి మునీర్ పాషా గౌరవ అధ్యక్షులుగా జి వెంకటయ్య

సహాధ్యక్షులుగా కె నారాయణ

మహిళ సాధ్యక్షులుగా సి సరస్వతీ

సంయుక్త కార్యదర్శిగా వేంకటేశ్వర్లు

మహిళ సంయుక్త కార్యదర్శి లుగా లక్ష్మి, ఆర్థిక కార్యదర్శిగా జి శంకర్, కార్యదర్శులుగాడి అంజయ్య, సిహెచ్ మొగులయ్య, మోహన్ రెడ్డి, వెంకటేశ్వర రావు, రాముశర్మ, బాబుల్ నాయక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల మాజీ మంత్రి హరీష్ రావు ఉద్యోగుల పట్ల చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించడం జరిగింది, ఇలాంటి వ్యాఖ్యాలని ఉపసంహరించుకోవాలని అన్నారు. రాష్ట్ర మాజీ మంత్రిగా పనిచేసిన హరీష్ రావు ఉద్యోగులందరూ ఎసి గదుల్లో కూర్చుని పని చేస్తారని చెప్పడం చాలా హాస్యాస్పదంగా ఉందని అన్నారు. రైతులంటే అందరికీ గౌరవం కానీ ఉద్యోగస్తుల జీతాలు ఆపి రైతుబంధు ఇవ్వడం అనడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు 1వ తారీకున జీతాలు ఇవ్వడానికి చేతకాని వారు ఇప్పుడు ఒకటో తారీఖున ప్రభుత్వం జీతాలు ఇస్తుంటే ఎందుకింత బాధని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో







పెండింగ్లో ఉన్న డి.ఏలు మెడికల్ రీయంబర్స్మెంట్లు, జిపి.ఎఫ్ పార్ట్ ఫైనల్ బకాయిలు ఇప్పటికి కూడా ఉద్యోగుల ఖాతాలలో జమ కాలేవని అన్నారు . నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత కొంత పరిస్థితులు మారుతున్నాయి అన్నారు. ఇదే ఒరవడిని కొనసాగిస్తూ పైన వానిని వారి వారి ఖాతాలలో జమ చేయాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు అదేవిధంగా 317 జిఓ స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయుల కు న్యాయం చేయాలని కోరారు . నూతనంగా ఎంపికైనటువంటి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఇచ్చినటువంటి బాధ్యతను సక్రమంగా నిర్వహించడానికి కృషి చేస్తామని అన్నారు అదేవిధంగా ఎంపిక చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు . కార్యక్రమంలో వివిధ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శంకర్పల్లి మండ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుదర్శన్ శ్రీనివాస్ చారి చేవెళ్ల మండలం అధ్యక్షులు దయానందం ప్రధాన కార్యదర్శి శివానందం గౌరవ అధ్యక్షులు శంకరయ్య బి దేవేందర్ రెడ్డి మండలాల కార్యవర్గ సభ్యులు రఫీ కా బేగం శ్రీనివాసరాజు నరేందర్ రెడ్డి జగదీష్ శ్రీనివాస్ రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి..

### జగద్గిరిగుట్ట సిఐ క్రాంతి కుమార్

ఆల్విన్ కాలనీ వెలుతురు: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జగద్గిరిగుట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ అన్నారు. ఆదివారం ఎన్ వై కే కోఆర్డినేటర్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆల్విన్ కాలనీలో జిహెచ్ ఎంసి శానిటేషన్ సిబ్బంది, ఆశా వర్కర్‌లు, సమాజ సేవ చేస్తున్న మహిళలను గౌరవించుకునే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జగద్గిరిగుట్ట సిఐ (సర్కిల్ ఇన్స్పెక్టర్) క్రాంతి కుమార్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు సేవ చేసే మహిళల్ని గౌరవించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కుమార్ యాదవ్‌ను అభి నందించారు.



అలాగే చదువుకునే పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని పిల్లలకి సమయం ఇచ్చి పిల్లల నడవడికను గమనించి, చెడు అలవాటును దరిచేరకుండా, సన్మార్గంలో నడిచే విధంగా క్రమశిక్షణ నేర్పుతు వారి భవిష్యత్తుకి పునాది వేయాలని అన్నారు. అనంతరం అడ్వకేట్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు సాధించలేనిదంటు ఏమీ ఉండదని మహిళా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. చట్టసభలలో 33% మహిళలకు అవకాశాన్ని కల్పించి మహిళల గౌరవాన్ని దేశ ప్రధాని నరేంద్ర మోడీ మరింత పెంచారని అన్నారు.

ఈ కార్యక్రమంలో బాలమిత్ర స్కూల్ కరస్పాండెంట్ ప్రత్యూష, సెన్సార్ బోర్డు సభ్యురాలు స్రవంతి మహిళా నాయకురాల్లో ద్రాక్షాయిని, శ్యామల, స్రవంతి, జ్యోతి, అనూష, అనిత, మునిషా, సత్య మరియు జిహెచ్ఎంసి సిబ్బంది, ఆశ వర్కర్లు, కమలాకర్ రెడ్డి, ఆర్కే చారి, శ్రీకాంత్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను గౌరవించడం మన కర్తవ్యం : కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

ఆల్విన్ కాలనీ, వెలుతురు: మహిళామణులందరినీ గౌరవించు కోవడం మన కర్తవ్యమని ఆల్ వెన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినో త్సవం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ 2వ ఫేస్ ఎం ఎల్ ఎన్ గార్డెన్స్ లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలందరిని కార్పొరేటర్ ఘనంగా సత్కరించి బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిగా లాలిస్తు, చెల్లిగా తోడుంటు, భార్యగా బాగోగులు చూస్తు, దాసిలా పనిచేస్తు కుటుంబ భారాన్ని మోస్తున్న మహిళలందరికీ పాదాభివంద నాలు తెలిపారు. నేటి కాలంలోని మహిళలు విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, అంతరిక్షం, వంటి అన్ని రంగాల్లో అద్భుతంగా రాణిస్తున్నారు అని కొనియాడారు. మహిళలను గౌరవించడం ప్రతీఒక్కరి బాధ్యత అని గుర్తుచేశారు. ఇంత అభివృద్ధి చెందిన ఆధునిక సమాజంలో



కూడా ఇంకా మహిళలను చిన్న చూపు చూస్తూ, కించపరుస్తూ, వారి మీద అఘాయిత్యాలు చేస్తున్న మానవ మృగలను కఠినంగా శిక్షించాలని అన్నారు.





విధిరాతను ఎదిరించి ఆత్మ గౌరవానికి ప్రతీక నిలుస్తూ ఎందరో నారీమణులు చరిత్రలో తమకంటూ ఓ స్థానాన్ని సాధించుకున్నారు.. వారందరిని స్మరించుకుంటూ స్త్రీ మూర్తులందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియ చేసారు.

## ఘనపురంలో వరుస దొంగతనాలు

### కనకం నుండి కారంపొడి దాకా ఏది వదల్లేదు

### ఒకే రోజు మూడు ఇళ్లల్లో చోరీ

కొల్చారం, 10 మార్చి 2024 (వెలుతురు న్యూస్): గణపురంలో వరుస దొంగతనాలతో దొంగలు కలకలం సృష్టిస్తున్నారు. గ్రామస్తులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తూ అటు పోలీసులకు సవాలు విసురుతున్నారు. కనకం నుంచి కారంపొడి దాకా ఏది కంట్లో పడితే అది వదలకుండా దోచుకెళుతున్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న గణపురం గ్రామంలో శనివారం రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. ఒకే రాత్రి మూడు ఇళ్లను దోచేశారు. గ్రామానికి చెందిన వడ్డే ఎల్లయ్య తండ్రి వెంకయ్య ఇంట్లో అర్ధ తులం బంగారం, కిలో వెండి, పదివేల రూపాయలు నగదు, గోడ టీవీ, బాక్సులను, అదే గ్రామానికి చెందిన బట్టి గారి భూదెమ్మ ఇంట్లో ముప్పై వేల నగదు, కమ్మలు, వెండి గొలుసులను,





కమ్మరి విమల ఇంటి నుండి ఐదువేల నగదు, కారంపొడి సహా అన్ని దోచుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని క్లూస్ టీం ద్వారా ఆధారాలు సేకరించారు. దొంగలు ఒకరు ఇద్దరు ఉన్నారా లేక ముఠాగా ఏర్పడి వరుస దొంగతనాలకు పాల్పడుతున్నారా? దొంగతనా నికి ఒకే గ్రామాన్ని ఎంచుకోవడంలో ఆంతర్యం ఏంటి అన్న విషయాలు వెలుగులోకి రావాల్సి ఉంది. కాగా గతంలో ఇదే గ్రామానికి చెందిన వెంకటాపురం గోపాల్, వడ్ల వీరేశంల ఇళ్లలో కూడా చోరీ జరిగింది. వరుస దొంగతనాలతో భయభ్రాంతులకు గురైన స్థానికులు వెంటనే దొంగలను పట్టుకుని తగిన శిక్ష విధించాలని కోరుతున్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

సిద్దిపేట రూరల్, వెలుతురు మార్చ్10:
బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ చిన్నకొడురూ మండల అధ్యక్షుడు కొమ్ము ప్రశాంత్ ఆధ్వర్యంలో ఆదివారం సావిత్రిబాయి పూలేకి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి యాదగిరి జిల్లా ఇన్చార్జి రోమాల బాబు అసెంబ్లీ ఇంచార్జ్ బాకూరి అశోక్ అసెంబ్లీ అధ్యక్షుడు పుల్లూరు ఉమేశ్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త స్త్రీల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడిన గొప్ప తీరవనిత అని సందర్భంగా వారు కొని ఆడారు బ్రాహ్మణ ఆధిపత్య నుండి చదువులేని మహిళలకు సత్యశోధకునూ స్థాపించి ఎంతోమంది పేద మహిళలకు చదువు అందించిన గొప్ప మహిళ అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఈర్ల మల్లేశం ముదిరాజ్ అసెంబ్లీ కోశాధికారి పొన్నాల నరసింహులు అసెంబ్లీ కార్యదర్శి రంగదాం బాను నంగునూరు మండల అధ్యక్షుడు ఖాతా మహేష్ రామ గళ్ళ తిరుపతి చిన్నకోడూరు మండల కోశాధికారి రాజు శివా కార్తిక్ రాజు స్థానిక నాయకులు పాల్గొన్నారు.





## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**తుర్కయంజాల్,వెలుతురు:**
తుర్కయంజాల్ మున్సిపాలిటీ 21వ వార్డులో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పుర మున్సిపాలిటీ చైర్పర్సన్ మల్ రెడ్డి అనురాధ రెడ్డి విచ్చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ, 12వ వార్డు కౌన్సిలర్ పుల్లగూరం కీర్తన విజయ నంద రెడ్డి,20వ వార్డు కౌన్సిలర్ కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## వికారాబాద్‌లో నిషేధిత హుక్కా పట్టివేత

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
వికారాబాద్ జిల్లా ఎస్పీ ఎన్ కోటిరెడ్డి గారి ఆదేశాల మేరకు జిల్లా టాస్కోఫోర్స్ ఇంఛార్జి ఎస్ఐ యం ప్రశాంత్ వర్ధన్ మరియు వారి యొక్క సిబ్బంది నమ్మదగిన సమాచారం మేరకు




వికారాబాద్ పట్టణంలోని గవ్నమెంట్ ఆసుపత్రి పక్కన గల ఎస్ జె పాన్ షాప్ విల్లా లో తనిఖీలు నిర్వహించగా ప్రభుత్వ నిషేధిత హుక్కా మరియు హుక్కా సంబంధిత పదార్థాలు 8950/- విలువ గల వాటిని సీజ్ చేసి పట్టణ పోలిస్టేషన్ కు అప్పగించనైనది.

## బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణ పారిశుద్ధ్య సేవకులకు సన్మానం..

**ముఖ్య అతిథిగా హాజరైన వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్**

**వికారాబాద్, జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
వికారాబాద్ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ముఖ్య భూమిక పోషిస్తున్న పారిశుద్ధ్య సేవకులను, వారి శ్రమను గుర్తించి మధు అక్కయ్య గారి ఆధ్వర్యంలో బ్రహ్మకుమారిస్ వారు వికారాబాద్ మున్సిపల్ లో పనిచేస్తున్న పారిశుద్ధ్య సేవకులను సన్మానించడం ఆనందంగా





ఉందని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. ఆదివారం బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో వికారాబాద్ శ్రీరామ మందిరం దగ్గర ఏర్పాటు చేసిన పారిశుద్ధ్య సేవకుల సన్మాన కార్యక్రమానికి చైర్ పర్సన్ ముఖ్య అతిథి హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ వికారాబాద్ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో భాగంగా ఉదయం 4 గంటలకే లేచి, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ్య సేవకులను ఎన్నిసార్లు సన్మానించిన తక్కువేనని అన్నారు. ఈ విషయంలో బ్రహ్మకుమారిస్ మధు అక్కయ్య గారికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారిస్ పరివారం, హెల్త్ అసిస్టెంట్ ఏసు, జవాన్లు వినోద్, చిన్నయ్య, రాజు, ఆశయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.






## శంకర్ పల్లి సిఐకి సన్మానం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**శంకర్ పల్లి మార్చి 10 (వెలుతురు):** శంకర్పల్లి నూతన సిఐగా పదవీ భాద్యతలు చేపట్టిన హాభీభుల్లా ఖాన్ కి స్వాగతం పలుకుతూ కాంగ్రెస్ పార్టీ శంకర్పల్లి మున్సిపాలిటీ అద్యక్షులు నా ప్రకాష్ గుప్తా ఆద్వర్యంలో సిఐకి సన్మానం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ అద్యక్షులు మహబూబ్ హుస్సేన్, మున్సిపాలిటీ వర్కింగ్ ప్రసిడెంట్ ప్రవీణ్ కుమార్, బిసి సెల్ అద్యక్షులు శివ యాదవ్, మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్ కాశెట్టి మోహన్, సీనియర్ నాయకులు జైలు అన్న, ప్రసాద్ రెడ్డి, ముదిరాజ్ శ్రీను, యూసుప్, అంజిరెడ్డి, సి లక్ష్మా రెడ్డి, ఉద్యమకారుల అద్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్, రావులపల్లి మాజీ వార్డు మెంబర్ సత్యనారాయన గౌడ్, రైతు కిసాన్ సంఘ అద్యక్షులు బి యాదిరెడ్డి, గంగరాజు, నిజామోద్దిన్, సీనియర్ నాయకులు అజీజ్, సాయి రెడ్డి, బి రాజిరెడ్డి, ఎన్ ఎస్ యూఐ అద్యక్షులు ఎజాస్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొనటం జరిగింది.

## ఆరుగాలం శ్రమించి వరి పంట సాగుచేస్తున్న అన్నదాతల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**
**సిద్దిపేట జిల్లా రైతుంగానికి సాగు నీళ్లు అందించాలి**
**రైతులను తక్షణమే ఆదుకోవాలి**
**రాజకీయాలు కాకుండా రైతు ప్రయోజనాల పై దృష్టి సారించాలి**
**నీళ్లు లేక కొత్త బోర్లు వేసుకొని రైతుల పైన ఆర్థిక భారం పడుతుంది...**
**రంగనాయక సాగర్ లోకి వెంటనే 1 టి ఎం సి నీటిని ఎత్తిపోయాలి...**
**ఆందోళన లో ఉన్న రైతుల సమస్య ను పరిష్కారించ కుంటే పోరాటానికి సిద్ధం..**
**రైతుల పక్షాన అండగా నిలుస్తాం....**
**రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ వ్రాసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**



**సిద్దిపేట రూరల్, వెలుతురు మార్చ్10:** సిద్దిపేట జిల్లా రైతంగా ప్రయోజనాల దృష్ట్యా మీకు ఈ లేఖ ద్వారా కొన్ని ముఖ్యమైన అంశాలు మీ దృష్టికి తీసుక వస్తున్నాను అని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ వ్రాసారు ఈ సందర్భంగా ఆరుగాలం శ్రమించి వరి పంట సాగుచేస్తున్న అన్నదాతల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రైతుల పక్షాన కోరుతున్నట్లు లేఖలో పేర్కొన్నారు సిద్దిపేట దుబ్బాక గజ్వేల్ నియోజకవర్గాల్లో సాగుచేస్తున్న యాసంగి పంటలు చేతికి రావాలంటే వెంటనే సాగు నీరందించాలని విజ్ఞప్తి చేశారు గడిచిన నాలుగేళ్లలో ముందస్తు ప్రణాళిక ప్రకారం రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సరిపడా సాగునీటిని అందుబాటులో ఉంచడం జరిగిందని కానీ నేడు మీ ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో అలసత్వం వహిస్తున్నట్లుగా అర్థమవుతుందన్నారు ఓ పక్క సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయి కళ్ళముందే ఎండిపోతున్న పంటలను కాపాడుకోవడానికి రైతులు అష్టకష్టాలు పడుతున్నారని చెప్పారు కొత్త బోర్లు వేయిస్తూ అప్పుల పాలవుతున్నారని వ్యవసాయ బావులకు సంబంధించి పూడికతీత పనుల్లో రైతులు నిమగ్నమయ్యా రన్నారు ఈ దుస్థితిని అధిగమించాలంటే వెంటనే రంగనాయక సాగర్ రిజర్వాయర్ లోకి 1 టీఎంసీ నీటిని ఎత్తిపోయాలని గత నాలుగేళ్లపాటు ఈ సమయంలో రంగనాయక సాగర్ నిండుకుండలా నీటితో కళకళలాడింది. కానీ ప్రస్తుతం నీళ్లు లేక రిజర్వాయర్ బోసిపోయి కనిపిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుండి కూడా తక్షణమే నీటిని విడుదల చేయాలి. అన్నపూర్ణ(అనంతగిరి) రిజర్వాయర్ లో కూడా 1 టీఎంసీ నీటిని నిల్వ ఉంచాలని లేఖలో కోరారు క్షేత్ర స్థాయిలో మీరు పరిశీలించి వాస్తవాలను గ్రహించాల్సిందిగా కోరుతున్నానని చెప్పారు రాజకీయాలు కాకుండా రైతుల ప్రయోజనాలపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు రైతులకు తగిన పరిష్కారం చూపించకుంటే త్వరలోనే రైతుల పక్షాన పోరాటాలకు సైతం సిద్ధమవుతామని స్పష్టం చేసారు రైతులకు అండగా ఉంటానని వెల్లడించారు.

## కమనీయం శివపార్వతుల కళ్యాణం


**బసవేశ్వర్ మందిరంలో కన్నుల పండగగా కళ్యాణోత్సవం**
**భారీగా హాజరైన శాంతినగర్ వాసులు, వివిధ వివిధ గ్రామాల ప్రజలు**

**జహీరాబాద్, 10 మార్చి, వెలుతురు :**
ఓం నమశివాయ, హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివనామ స్మరణతో జహీరాబాద్ పట్టణంలోని శాంతినగర్ కాలనీ బసవేశ్వర్ మందిరంలో శివపార్వతుల కళ్యాణ మహో త్సవం కన్నుల పండుగగా జరిగింది. వేదమంత్రోచ్చరణల మధ్య సుమారు మూడు నాలుగు గంటల పాటు కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగింది. పట్టణ పరిధిలోని బ్రిలియంట్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ చంద్రశేఖర్ శివపార్వతులకు పట్టు వస్త్రాలు సమర్పించారు. చంద్రశేఖర్ సునీత, రాజేష్ శ్రీలతలు హాజరై శివపార్వతుల కళ్యాణం



నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో కళ్యాణ మండపాన్ని పూలతో అలంకరించారు.

శివపార్వతుల వివాహ వేడుకలు చూస్తున్న భక్తులు ఆనందంతో పులకరించిపోయారు. అనం తరం భక్తులకు



అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గణేష్, బసవేశ్వర్ మందిరం పూజారి సురేష్ స్వామి, ఆలయ కమిటీ సభ్యుల నారాయణ రెడ్డి, ధనారం భాస్వరాజ్, సునీల్, అయాల కమిటి సభ్యులు, శాంతినగర్ వాసులు, భక్తులు పాల్గొన్నారు.





## బాల బాలికలు విద్యతో పాటు సైక్లింగ్ పోటీల్లో పాల్గొని మెడల్స్ కొట్టండి

**ఉద్యోగాల్లో రాణించేందుకు సైక్లింగ్ క్రీడల్లో పాల్గొనండి**
**తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లారెడ్డి**

**రామాయంపేట, వెలుతురు మెదక్ జిల్లా, మార్చి, 10:**
బాల బాలికలు విద్యతో పాటు సైక్లింగ్ పోటీల్లో పాల్గొని మెడల్స్, మెరిట్ సాధించాలని రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పి. మల్లా రెడ్డి పిలుపునిచ్చారు. ఉద్యోగాల్లో రాణించేందుకు సైక్లింగ్ క్రీడల్లో పాల్గొని పోటీతత్వం అలవర్చుకొని నెగ్గాలని సూచించారు. ఆదివారం రామాయం పేటలో రాష్ట్ర స్థాయి సైక్లింగ్ చాంపియన్ షిప్ పోటీలు ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం మెదక్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ జానకిరామ్ సిఅర్ మాట్లాడుతూ ప్రతి నిత్యం సైక్లింగ్ తొక్కడం వల్ల గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుందన్నారు.

సైక్లింగ్ మీ గుండె కండరాలను బలపరుస్తుందని, రెస్టింగ్ పల్స్ తగ్గిస్తుంది, రక్తంలో కొవ్వు స్థాయిలను తగ్గిస్తుందన్నారు. రెగ్యులర్ సైక్లింగ్ మీ గుండె, ఊపిరితిత్తులు, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుందని తెలిపారు. మీ హృదయ సంబంధ సమస్యలను తగ్గిస్తుందనీ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి మౌంటెన్ బైక్ చాంపియన్ షిప్ పోటీలు రామాయంపేట పట్టణ శివారులోని పకీర్ సాల గుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయం నుండి రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు పి.మల్లారెడ్డి, మెదక్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు జానకిరామ్‌లు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి కాలంలో, "జీవన శైలి సంబంధిత వ్యాధులు" అనే పదం సర్వసాధారణంగా మారిందన్నారు. ఊబకాయం మరియు గుండె సంబంధిత సమస్యలకు దారితీసే తక్కువ లేదా శారీరక శ్రమ లేకుండా ప్రజలు నిశ్చల జీవనశైలిని నడిపించినప్పుడు ఇటువంటి వ్యాధులు సంభవిస్తాయన్నారు. అటువంటి దృష్టాంతంలో, అటువంటి అనారోగ్యాలను నివారించడానికి సైక్లింగ్ ఒక ఆహ్లాదకరమైన మార్గం అని వివరించారు. ఇది మీ శరీరాన్ని బలోపేతం చేస్తూ మానసికంగా మరియు శారీరకంగా చురుకుగా ఉంచడంలో సహాయపడు తుందన్నారు. ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి సైకిల్ తొక్కడం వల్ల కలిగే ప్రయోజనాలు చాలా ఉన్నాయని కార్డియోవాస్కులర్ ఫిట్‌నెస్ యొక్క ఉన్నత స్థాయి, కీళ్ల నొప్పులను తగ్గించడం, మెరుగైన వశ్యత మరియు కండరాల బలం, రిలాక్స్ మైండ్, పెరిగిన సంతులనం మరియు భంగిమ, బరువు తగ్గడం, ఆరోగ్యకరమైన మెదడు, ప్రతిరోజూ సైకిల్ తొక్కడం వల్ల కలిగే అత్యుత్తమ ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి అని అన్నారు. రన్నింగ్ కంటే సైకిల్ తొక్కడం మంచిదని తెలిపారు.

### ఇండోర్ వర్సెస్ అవుట్‌డోర్ సైక్లింగ్ రెగ్యులర్

సైకిల్ తొక్కడం వల్ల కలిగే ప్రయోజనాలు ఉన్నాయి అని అన్నారు. సైక్లింగ్ యొక్క కొన్ని దీర్ఘకాలిక ప్రయోజనాలు వివరించారు. కార్డియోవాస్కులర్ ఫిట్‌నెస్ యొక్క ఉన్నత స్థాయి మీ కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్, సాధారణంగా మీ సి.అర్.ఎఫ్ అని పిలుస్తారు, మీ ఆరోగ్య స్థితిని మరియు కొన్ని ఆరోగ్య సమస్యల సంభావ్యతను నిర్ణయిస్తుంది. సి.అర్.ఎఫ్ మీ శరీరం ఆక్సిజన్‌ను గ్రహిస్తుంది మరియు పొడిగించిన కార్యాచరణ తర్వాత మీ కండరాలు మరియు అవయవాలకు పంపిణీ చేసే సామర్థ్యాన్ని అంచనా వేస్తుంది. సాధారణంగా, మీ సి.అర్.ఎఫ్ స్థాయి ఎక్కువగా ఉంటే, వ్యాధులు సంక్రమించే అవకాశం తక్కువగా ఉంటుంది. సైక్లింగ్ యొక్క ప్రధాన ప్రయోజనాల్లో ఇది ఒకటి అని తెల్పారు.

### కీళ్ల నొప్పులను తగ్గించడం


సైకిల్ తొక్కడం వల్ల కలిగే ప్రయోజనాల్లో ఒకటి ఏమిటంటే ఇది కీళ్ల నొప్పులు, దృఢత్వం మరియు ఆస్టియో ఆర్థరైటిస్‌తో ఉన్న మధ్య వయస్కులు మరియు వృద్ధులలో క్రియాత్మక పరిమితులను గణనీయంగా తగ్గిస్తుందన్నారు. జర్నల్ ఆఫ్ రుమటాలజీలో ప్రచురించబడిన ఒక అధ్యయనం ద్వారా ఇది నిరూపించబడిందని తెలిపారు. స్థిరమైన బైక్‌లపై తరచుగా వ్యాయామం చేసే రుమటాయిడ్ ఆర్థరైటిస్ రోగులు వారి హృదయ ఆరోగ్యాన్ని మరియు రక్తపోటును మెరుగుపరుస్తారని మరియు కీళ్ల నొప్పుల యొక్క తక్కువ లక్షణాలను అనుభవించారని మరొక అధ్యయనం కనుగొందన్నారు. మెరుగైన వశ్యత మరియు కండరాల బలం ఒక ప్రధాన సైక్లింగ్ ప్రయోజనం ఏమిటంటే ఇది రోజువారీ కార్యాచరణను నిర్వహించడంలో సహాయపడుతుంది మరియు వృద్ధాప్యంతో సంబంధం ఉన్న ఎముక మరియు కండరాల నష్టాన్ని ఆలస్యం చేస్తుందన్నారు. పెరిగిన వశ్యత మీరు మరింత నిటారుగా నిలబడటానికి, తక్కువ నొప్పులు మరియు నొప్పులను అనుభవించడానికి మరియు గాయం అవకాశాలను తగ్గించడంలో సహాయపడుతుందని ఆరోగ్య నిపుణులు విశ్వసిస్తున్నారు అని అన్నారు.

### రిలాక్స్ మైండ్

సైకిల్ తొక్కడం వల్ల శరీరం మరియు మనస్సుపై ప్రశాంతమైన ప్రభావం ఉంటుందన్నారు. అందువల్ల, ఇది పని లేదా ఇతర పరిస్థితుల నుండి ఒత్తిడిని తగ్గించడంలో మీకు సహాయపడ వచ్చు. సైక్లింగ్ సమయంలో ఎండార్ఫిన్లు లేదా "ఫీల్-గుడ్" హార్మోన్లు విడుదలవుతాయి. ఈ హార్మోన్లు మీ మానసిక స్థితిని పెంచడానికి మరియు మీ మనస్సును ప్రశాంతంగా ఉంచడానికి సహాయపడతాయి. క్రమం తప్పకుండా సైక్లింగ్ చేయాలి అని అన్నారు. ఈ చాంపియన్ షిప్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రంలోనీ 33 జిల్లాల నుండి దాదాపు 150 మంది సైక్లిస్టులు పాల్గొని పోటి పడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి విజయ్ కాంత్, మెదక్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు జానకిరామ్ సిఅర్, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అధికారి నాగరాజు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రధాన కార్యదర్శి మధన్ మోహన్ రావు, ఏలేటి రాజశేఖర్ రెడ్డి, సెలెక్షన్ కమిటీ అబ్జర్వర్ మనోహర్, ఇండియా ఫెడరేషన్ కన్వీనర్ దత్తాత్రేయ, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి రమేష్, కృష్ణ యాదవ్, మ్యాక్స్ వెల్ టవర్, ఆకాష్, ధర్మతేజ, పాశ, భాస్కర్ రెడ్డి, రత్నాకర్, దివాకర్ పాండు, కెల్ ఇండియా అకాడమీ కోచ్ యాదగిరి, పి.ఇ.టి లు ప్రసాద్, శ్రీనివాస్, శ్రీశైలం, శేఖర్, భారత్, స్వామి, గీతా తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ విద్యావేత్త కాంగ్రెస్ జిల్లా నాయకులు మారపల్లి మల్లారెడ్డిని పరామర్శించిన కోమ్మాయిగూడెం యువకులు

**రామన్నపేట యాదాద్రి జిల్లా,వెలుతురు న్యూస్:**
ప్రముఖ విద్యావేత్త కాంగ్రెస్ నా యకులు చౌటుప్పల్ మల్లికార్జున హై స్కూల్ అధినేత మారేపల్లి మల్లారెడ్డి ఇటీవల గుండె శస్త్ర చికిత్స చేసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటు న్నారు. కోమ్మాయిగూడెంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసినాడు .ఆపదలో ఉన్న వారిని ఆదుకున్నాడు . అలాంటి వ్యక్తి అనారోగ్యం ఉన్నాడని తెలుసుకొని కొమ్మ యిగూడెం యువకులు వెలిమినేడు గ్రామం వద్ద హనుమాన్ గుడిలో మల్లారెడ్డి కోలుకోవాలని ఆయు ఆరోగ్యాలతో ఉండాలని హనుమాన్ గుడిలో పూజలు చేయడం జరిగింది. తదినంతరం మరపల్లి మల్లారెడ్డికి పూజ ప్రసాదాలు అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బోయపల్లి రాములు, బోయపల్లి




శీను, బోయపల్లి రమేష్, బాలగోని శ్రీనివాస్, వీరమల రమేష్, గోపగోని జగన్, బోయపల్లి నాగరాజ్, ఎర్ర రాజు, తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com